జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 6 | ఆగస్టు | 2025 • పేజీలు : 5



# మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం... ఎమ్మెల్యే రాగమయి.

**సత్తుపల్లి ఆగస్టు05(ప్రజా జ్యోతి ):**మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ దగ్గర నుండి మున్సిపల్ కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి పరిసర మిగతా 2 లో...





## తిరుమలాయపాలెం మండల
# అభివృద్ధి నా బాధ్యత

- మండలం అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షలకు పైగా నిధులు మంజూరు.
- 46 కోట్లతో మండలంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు.
- మండల కేంద్రంలో ఉన్న 30 పడకల ఆసుపత్రి 50 పడకలకు అప్ గ్రేడ్.
- రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్ధిదారులకు
- సి.ఎం.ఆర్.ఎఫ్., కల్యాణ లక్ష్మీ చెక్కులు, నూతన రేషన్ కార్డులను అందజేసిన
- రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి.

**తిరుమలాయపాలెం, ఆగస్టు 5, ప్రజా జ్యోతి :**తిరుమలాయపాలెం మండలం అభివృద్ధి నా బాధ్యత అని మంత్రి పొంగులేటి తెలియజేశారు. మంగళవారం తిరుమలాయపాలెం పర్యటనలో భాగంగా మండల అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షల పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి తిరుమలాయపాలెంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్., కల్యాణ లక్ష్మీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వారం రోజుల తర్వాత నిన్న రాత్రి కురిసిన వర్షం రైతాంగానికి మేలు చేస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టామని అన్నారు. తిరుమలాయపాలెం (మామిళ్ళకుంట) నుండి ఎదుల్లచెరువు వరకు ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, తిరుమలాయపాలెం నుండి పిండిప్రోలు వయా డొంక వరకు 2 కోట్ల 20 లక్షలతో మిగతా 2 లో...



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి

- సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు చర్యలు చేపట్టాలి.
- పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
- తిరుమలాయపాలెంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రకృతి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

2 లో...

# గిరిజన సంక్షేమ శాఖ పీఎంహెచ్ వసతి గృహాన్ని సందర్శించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పీఎంహెచ్ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు భవిష్యత్తులో స్థిరపడటానికి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని అనుకున్నది సాధించే వరకు పోరాడుతూనే ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఖమ్మం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ పిఎంహెచ్ వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మిగతా 2 లో...

# మున్నేరు వరదపై ముందస్తు చర్యలు

## మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మున్నేరు వాగు వరద పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని,ఒకవేళ వరద వృద్ధితి పెరిగితే ప్రజల రక్షణ కోసం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తక్షణ చర్యలు చేపట్టారు. ముందస్తు పరిస్థితులను అంచనా వేసేందుకు వరద ప్రభావిత ప్రాంతాలలో ఆయా రిహాబిలిటేషన్ సెంటర్లను సందర్శించారు. ప్రధానంగా స్వర్ణభారతి కళ్యాణ మండపం జడ్పీహెచ్ఎస్ మల్లమడుగు స్కూల్ ప్రాంగణాలను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ కేంద్రాల్లో రీహబిలిటేషన్ మిగతా 2 లో...

## మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం... ఎమ్మెల్యే రాగమయి.

(మొదటి పేజీ తరువాయి... )

ప్రాంతాల్లో సింగరేణి ప్రభావం వలన విపరీతమైన వేడి వస్తుందని, వాతావరణం సమతుల్య స్థితిలో లేదని రాబోయే తరాలకు ఎంతో కొంత మేలు చేసే విధంగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, ఈ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మొక్కలను నాటినారు. మొక్కలను నాటటమే కాకుండా వాటిని సంరక్షించి, పెద్ద చేస్తే అవి మానవ మనుగడకు ఎంతో మేలు చేస్తాయని తెలియజేశారు. మొక్కల వలన కాలుష్య నివారణ ఆక్సిజన్ వంటివి లభిస్తాయని,మొక్కలను విరివిగా పెంచడం వలన పచ్చదనం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, గఫార్, దూదిపాళ్ళ రాంబాబు, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్, చల్లగుండ్ల కృష్ణయ్య,గొల్లమూడి మధు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 5, ప్రజాజ్యోతి :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల, సామాజిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, మెడికల్ ఫార్మసి, ఎమర్జెన్సీ ఓ.టి, క్యాజువాల్టీ, ఇన్ పేషంట్, పురుషుల వార్డు, ప్రసవ గది, ఇసిజి రూమ్, ల్యాబ్ శాంపిల్ గది, ఫీవర్ రిజిస్టర్ పరిశీలించారు. పేషంట్ల వార్డుల కిటికీలకు పరదాలు పెట్టాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా గర్భిణీ మహిళలు, పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ ప్రదేశం, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా ఆశా సిబ్బంది గ్రామాలలో పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా ప్రత్యేక వైద్య అందించేలాగా చూడాలని తెలిపారు. డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన వైద్య పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండల అభివృద్ధి నా బాధ్యత

(మొదటి పేజీ తరువాయి... )

నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 45 కోట్లతో ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, దీని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, విద్యార్థులకు తరగతులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 30 పడకల ఆసుపత్రి 26 కోట్లతో 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. తిరుమలాయపాలెం నుంచి ముల్కలపల్లి బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కోటి 50 లక్షలు, అంతర్గత సిసి రోడ్లకు 92 లక్షలతో పూర్తి చేసి మరో 50 లక్షలు మంజూరు చేశామని అన్నారు. తిరుమలాయపాలెం మండల హెడ్ క్వార్టర్ కు 77 కోట్ల 50 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతగా పాలన సాగిస్తున్నదని అన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుండి సరఫరా చేస్తున్న సన్న బియ్యం సరఫరా, మొదటి విడత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఒక విడత మంజూరు చేశామని, మరో 3 విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. కులాలకు, మతాలకు పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. తరతరాల నుండి మనకు ఉన్న ఆస్తుల పట్ల గత ప్రభుత్వం ధరణి పేరుతో అభద్రత కల్పించిందని, రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించి భూ భద్రత కల్పించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించనున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రేషన్ కార్డులను అర్హులందరికీ పంపిణీ చేస్తున్నామని, ఇప్పటి వరకు 5 లక్షల 17 వేల రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. రేషన్ కార్డులు నిరంతర



ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరైనా అర్హులు దరఖాస్తు చేసుకుంటే విచారించి మంజూరు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం మన మీద అప్పుల భారం పెట్టినప్పటికీ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి చేతుల మీదుగా 3 కోట్ల పైచిలుకు వ్యయంతో 2 బీటీ రోడ్లు నిర్మాణ పనులు శంకుస్థాపన చేశామని, ఈ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా 20 వేల పైగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు ద్వారా పేద కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యంతో పాటు 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం లబ్ది సైతం చేకూరుతుందని, రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారుల సంతోషం చూస్తే చాలా సంతృప్తి లభిస్తుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. తిరుమలాయపాలెం రైతు వేదిక ఎదురుగా నిర్మాణంలో ఉన్న తోట శ్రీనివాస్ ఇందిరమ్మ ఇంటిని, మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. లబ్దిదారుని ముఖంలో సంతోషాన్ని చూసి అభినందించారు. వేగంగా నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, విద్యుత్ శాఖ చింత మల్ల నాగేశ్వరరావు తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బుర్ర రాజశేఖర్ రెడ్డి, మాజి ఎంపిపిలు అశోక్, మంగీలాల్, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మద్దులపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, నల్లమల్ల ప్రతాప్, పోట్ల కిరణ్, మిర్యాల విక్రం రెడ్డి, వెన్న బోయిన సుధాకర్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు, గుండెబోయిన ముత్తయ్య, మోరపాక నాగయ్య, కట్కూరి శ్రీనివాసరెడ్డి, మోరపాక నాగయ్య, గుగ్గిళ్ళ అంబేద్కర్, సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కొమ్మటి నాగేశ్వరరావు, పులు గుజ్జు వెంకటస్వామి, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ నాయకురాలు గోకినపల్లి సరోజన, పి వై ఎల్ డివిజన్ నాయకులు పరిక పల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ పీఎంహెచ్ వసతి గృహాన్ని సందర్శించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

(మొదటి పేజీ తరువాయి... )

ఇష్టానుసారంగా బయట తిరగకుండా దృష్టి ఎప్పుడూ చదువుపై పెట్టాలని, తీరిక సమయంలో లైబ్రరీలో ఉన్న పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ప్రతి విద్యార్థి మనసులో ఏదో ఒక కోరిక ఉంటుందని జిల్లా కలెక్టర్గా,డాక్టర్ గా,ఉపాధ్యాయుడిగా ఏదో ఒక రంగంలో స్థిరపడి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం ఉంటుందని అందుకు ఇప్పటినుండే దానికి సంబంధించిన శిక్షణలు తీసుకొని అనుకున్నది సాధించాలని అన్నారు. ఈ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.విద్యార్థుల కోరిక మేరకు ఉన్నత ఉద్యోగాల కొరకు ప్రేరణ పొందడానికి కోచింగ్ సెంటర్ మరియు లైబ్రరీలో విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు సమకూరుస్తామని అన్నారు.అనంతరం గిరిజన భవనం సందర్శించి ప్రస్తుతం ఉన్న నిధులతో గిరిజన భవనంలో టాయిలెట్, బాత్రూమ్స్, మంచినీటి సౌకర్యం ఏవైనా శుభకార్యాలు చేసుకోవడానికి అనువుగా ఉండేలా సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం ఖమ్మం పట్టణంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు నెలకొల్పిన మహిళా మార్ట్ సందర్శించి మహిళా మార్ట్ లో అమ్మకాలు జరుపుతున్న వస్తువుల వివరాలు మరియు గ్రూప్ మహిళలకు ఆదాయ మార్గాలు ఏ విధంగా వస్తున్నవి మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నారాయణరెడ్డి, వైరా ఏటీడీవో భారతీదేవి తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు వరదపై ముందస్తు చర్యలు

(మొదటి పేజీ తరువాయి... )

ఏర్పాట్ల విషయాన్ని ఇంజినీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, సంబంధిత వార్డ్ ఆఫీసర్లతో సమీక్షించారు. ఒక్కో కేంద్రంలో ఎంత మంది బాధితులను తాత్కాలికం గా ఆశ్రయింపజేయగలమో, వారికి శుభ్రమైన వసతి, తాగునీరు, ఆహార పంపిణీ, వైద్య సహాయం వంటి సదుపాయాలు ఎలా అందించవచ్చో ఆచరణాత్మకంగా పరిశీలించారు. కేంద్రాలలో సురక్షితంగా ఉండే సామర్థ్యం, అవసరమైన సామాగ్రి అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చాలా కీలక మని తెలిపారు. అలాగే,వరదల సందర్భంలో ప్రజలకు సమా చారం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు, హెల్ప్ లైన్ నెంబర్లు ప్రదర్శన, అవగాహన కార్యక్రమాలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజల రక్షణకు నిబద్ధంగా ఉండాలని ఆదేశించారు. మున్సిపల్ కార్పొ రేషన్ విభాగాలు, డిజాస్టర్ మేనేజ్ మెంట్ టీమ్ లు, హెల్త్ డిపార్ట్ మెంట్ సమన్వయం కలిగి విపత్తు నిర్వహణకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ సూచించారు.

# యంగ్ ఇండియా స్కూళ్లతో కొత్త విద్యా యుగానికి నాంది
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, 1వ,59వ, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు ఈ సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు అందజేయనున్నాం అని హామీ ఇచ్చారు. గతంలో విద్యలో వెనుకబడిన ఈ ప్రాంతానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ. 470 కోట్లను విద్యాభివృద్ధికి కేటాయించామని తెలిపారు. జేఎన్‌టీయూ ఏర్పాటు కోసం 208 కోట్లు, పాలేరు నియోజకవర్గంలో ఐటీఐ కాలేజీ మంజూరు చేయించామని చెప్పారు.గత ప్రభుత్వం నిర్మించిన రెసిడెన్షియల్ స్కూళ్లు కోళ్లఫారాలు,రైస్ మిల్లుల్లో మారిపోయాయని విమర్శించారు.కానీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అందరూ ఒకే వేదికపై చదువుకునేలా యంగ్ ఇండియా స్కూళ్లు నిర్మిస్తున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ కూడా ప్రారంభించాం అని పేర్కొన్నారు.బీ ఆర్ ఎస్ నిర్వాకం వల్లే విద్యార్థులు ఈ దుస్థితికి చేరుకున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు అంటూ గత ప్రభుత్వ పెద్దలపై విమర్శలు గుప్పించారు.ఎన్ని ఇబ్బందులు వచ్చినా పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం. తల్లిదండ్రులు కష్టపడి పాఠశాలలకు పంపిస్తున్నారు.ఆ కోరిక నెరవేర్చే బాధ్యత మీది.విద్యార్థుల కోసం ఏదైనా కావాలన్నా నేను సాయం చేస్తా అని భరోసా ఇచ్చారు.

## బోర్ వెల్ మంజూరు చేయించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జూబ్లీ పుర ప్రాథమిక పాఠశాల నందు మంత్రివర్యులు తుమ్మల సహకారంతో 46 డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం బోర్ వెల్ మంజూరు చేయించి పను లు ప్రారంభించారు.జూబ్లీ పుర ప్రాథమిక పాఠశాల నందు గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా బోర్ వెల్ పూడిపోయినది. తదనంత రం మరమ్మతులు చేపించగా తరచు నీరు రాక ఇబ్బంది పడుతున్న విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా అట్టి సమస్యను మేయర్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి వెంటనే బోర్వెల్ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు.మంగళవారం మున్సిపల్ సాధారణ నిధులతో బోర్వెల్ పనులను కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు.పాఠశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు మంత్రి కి మేయర్ కి కమిషనర్ కి కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు సూదన్, అధ్యాపకులు భాస్కర్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకు లు దయ్యాల నాగేశ్వరరావు, తుపాకుల మధు,మరాటి భీరేష్, ఎమ్మే రామకృష్ణ,భైరోజు సంతోష్, కాంట్రాక్టర్ రమేష్,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**బోనకల్,ఆగస్టు 05,(ప్రజాజ్యోతి ):**
మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహిస్తున్న బక్క సురేష్,ఆల్లపాడు గ్రామపం చాయతీ కార్యదర్శిగా ఎదురు నిర్వహిస్తున్న మల్లాది శ్రీనివాస్ లను మంగళ వారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, వీరు ఇద్దరు కార్యదర్శులు విధి నిర్వహణలో తప్పుడు అటెండెన్స్ ని చూపి విధులకు హాజరు కావడం పట్ల కలెక్టర్ సస్పెండ్ చేస్తూన్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

## పాలిస్తీనా ప్రజలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

▪ సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఆగస్టు 7న ఉదయం 10.00గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుంచి జడ్పీ సెంటర్ వరకు పాలస్తీనాపై ఇజ్రాయల్ దాడులకు నిరసన తెలపడం, పసిపిల్లల హత్యలను ఖండించ డం మనుషులుగా మన కనీస బాధ్యత అని భావించామని వక్తలు తెలిపారు.ప్రపంచ దేశాలు ఒక్కళ్ళ మీద ఒక దాడి చేయ కుండా ఉండాలని అందరూ కలిసి మెలిసి ఉండాలని కోరుకుంటు న్నాను.ఖమ్మంలో ఒక భారీ నిరసన ర్యాలీని తలపెట్టింది.ఈ ర్యాలీలో అన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు,విద్యార్థి సంఘాలు,సామాజిక కార్యకర్తలు,స్థానిక పౌరులు పాల్గొని తమ సంఘీభావాన్ని చాటనున్నారు.పాఠశాలలను,ఆసుపత్రు లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. ప్రజలకు ఎలాంటి ఆహారం అందకుండా చేస్తోంది. ఇజ్రాయల్ పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న అన్యాయాన్ని ఖండించడం,అంతర్జాతీయ సమాజాన్ని ఈ హింసను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరడం ర్యాలీ ఉద్దేశ్యం.మానవ త్వం, న్యాయం శాంతి కోసం నిలబడే ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీలో చేరి తమ నిరసన తెల పాలని కోరుతున్నాము.నిరసన సందేశాలతో కూడిన బ్యానర్లు,ప్లకార్డులు తీసుకురావచ్చు. అందరూ ఈ నిరసన ర్యాలీలో పాల్గొని పాలస్తీనా ప్రజలకు మద్దతు తెలపాలని కోరారు.

## ఉరి వేసుకొని బెటాలియన్ కానిస్టేబుల్ మృతి



**సత్తుపల్లి ఆగస్టు05(ప్రజా జ్యోతి):** ఉరి వేసుకుని ఓ బెటాలియన్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన, మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గంగారం 15 బెటాలియన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అల్లం బాల రాజు (40) పిసి 1215 అను వ్యక్తి బేతుపల్లి గ్రామంలో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నాడు. గత ఏడాది క్రితం భార్యాభర్తల నడుమ విభేదాలు రావటంతో,భార్య పిల్లలతో కలిసి తమ పుట్టింట్లో ఉంటుంది. మద్యానికి బానిసైన అతను మద్యం మత్తులో గత రెండు రోజులు క్రితం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎవరు గమనించక పోవడంతో ఇంటి నుండి దుర్వాసన రావడంతో ఇంటి యజమాని గమనించి, బెటాలియన్ అధికారు లకు తెలియజేశారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య,కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు క్యాష్ రివార్డు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఉత్సాహంతో పనిచేసే పోలీస్ సిబ్బందిని మరింత ప్రోత్సహిస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఇటీవల జిల్లాలో గంజాయి వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కష్టపడి పనిచేసిన టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎస్ కె.ఖాసీంఅలీ,కానిస్టేబుల్ వి.గోపి,యం.సతీష్ లను పోలీస్ కమిషనర్ అభినందించి, క్యాష్ రివార్డు అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 33 గంజాయి కేసుల్లో 120 మంది నిందుతులను అరెస్ట్ చేయడంలో,192 కేజీల గంజాయి పట్టుకోవడంలో ఈ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని తెలిపారు.ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజరక్షణ కోసం అంకితభావంతో భాధ్యతలు నిర్వహిస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ,ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

## గ్రానైట్ పరిశ్రమను ప్రోత్సహించాలి

▪ ఖమ్మం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ హడాక్ కమిటీ సభ్యులు వడ్డెం. విజయ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లాలో సింగరేణి ఆర్టీసీ కంటే ఎక్కువ మందికి ఉపాధిని కల్పించే గ్రానైట్ పరిశ్రమలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి అని వడ్డెం.విజయ్ ఒక ప్రకటనలో తెలియజేశారు ప్రభుత్వం గ్రానైట్ పరిశ్రమను ఆదాయం వనరులు దృష్టితో కాకుండా అన్ని వర్గాల వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దానిలాగా పరిగణలోకి తీసుకోవాలి ఇప్పుడు ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాల వలన అసలే గ్రానైట్ పరిశ్రమలు సంక్షోభా న్ని ఎదుర్కొంటుంది మరలా ఇప్పుడు అధిక పన్నులు వేసి గ్రానైట్ యజమానులను పెనం మీద నుంచి పోయిలో వేసినట్లు అయినది దానివలన పరిశ్ర మలు మూతపడే అవకాశం ఉన్నది కావున తక్షణమే ప్రభుత్వం ఈ నిర్ణయా లను మార్చుకొని గ్రానైట్ పరిశ్రమల మీద అధిక పన్నులను తగ్గించాలి అలాగే ప్రభుత్వ స్థలాలలో ఉన్న క్వారీలను ఆక్షన్ పద్ధతిలో కాకుండా పాత పద్ధతిలో లీజులు ఇచ్చి గ్రానైట్ పరిశ్రమని ఆదుకోవాలి మన పక్క రాష్ట్రం ఆంధ్రాలో మైనింగ్ పాలసీలను పాత పద్ధతిలో కొనసాగించే విధంగా జీవోలను విడుదల చేయడం వలన అక్కడ పరిశ్రమ యజమానులు ఉత్సాహంతో కొత్త యూనిట్లు పెట్టడానికి కూడా ముందుకు వస్తున్నారు దానివలన అక్కడ ఎక్కువ మందికి ఉపాధి కలుగుతుంది అలాగే మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఖమ్మం జిల్లాలో ఎక్కువమందికి ఉపాధిని కల్పించే పరిశ్రమను ఆదుకోవాలని ఖమ్మం జిల్లా మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం



**బోనకల్,ఆగస్టు05,(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనకు గ్రామ గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దప్రోలు సైదులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుదైన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వంలో సొంత ఇంటి కల నెరవేర్చే బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీసుకున్నారన్నారు,అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామన్నారు,ఉపాధ్యక్షుడు తాటికొండ ఇజ్రాయిల్ సొసైటీ ఉపాధ్యక్షుడు గంగసానిరాఘవరావు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాల రామారావు మాజీ సర్పంచ్ దామాల బాబు సొసైటీ డైరెక్టర్ తాడికొండ అచ్చయ్య జంగం నాగులు పెద్దప్రోలు తిరుపతిరావు మోదుగు ఫినిజియన్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## నానో యూరియా వాడకం పై రైతులకు క్షేత్ర ప్రదర్శన

- మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్



**బోనకల్,ఆగస్టు05,(ప్రజాజ్యోతి):**మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామంలో నానో(ద్రవ)యూరియా వాడకంపై రైతులకు మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. సాధారణ యూరియాలో నత్రయని వినియోగ సామర్థ్యం 30% నుంచి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వలన 80 నుంచి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని తెలిపారు.నానో యూరియాతో పాటు నానో డిఏపి కొన్ని రకాల పురుగుమందులతో కలిపి కూడా పిచికారి చేసుకోవచ్చన్నారు,ఈ విధంగా చేయడం వల్ల రైతులకు ఖర్చు కూడా ఆదాబిఅవుతుందని పేర్కొన్నారు.ఇది మొక్కల నత్రజని అవసరాన్ని సమర్థవంతంగా తీరుస్తూ, ఆకులలో కిరణజన్య సంయోగక్రియను పెంచుతుంది,వేర్లలో కణజాలమును వృద్ధి చెందిస్తుంది,ఉపయోగకరమైన పిలకలను, శాఖలను పెంచుతుందన్నారు,ఇది పంట ఉత్పత్తుల పోషక విలువలను పెంచుతుంది. పంట ఉత్పాదకతను పెంచి, పంట సాగు ఖర్చు తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుతుంది.రైతులు 500 మి. లీ నానో యూరియా బాటిల్ ను సులభంగా ఉపయోగించవచ్చునని దాంతోపాటు నిల్వ చేయవచ్చన్నారు, వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ హుస్సేన్ సాహెబ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చిన్ననాటి నుండి తన లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**మంగళవారం మల్లెమడుగు జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యపాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కమిషనర్ ముఖాముఖీగా మాట్లాడారు.విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలని దాన్ని సాధించేవరకు కష్టపడి చదవాలని వారికి దిశా నిర్దేశం చేశారు, లక్ష్యం ఏదైనా కానీ ఇవ్వండి అది చదువులో గానీ కానీ ఆటల్లో కానీ ప్రావీణ్యం సాధించేలాగా కృషి చేయాలని గైడ్ చేశారు.తాను జమ్మూ కాశ్మీర్ లోని మారుమూల గ్రామంలో జన్మించానని, తన తండ్రి ఒక స్కూల్ టీచర్ అని పేర్కొన్నారు.చిన్నప్పటినుంచే తన లక్ష్యాన్ని నిర్ణయించుకొని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని తన అనుభవాన్ని పంచుకున్నారు.కమిషనర్ సందేశం విద్యార్థుల్ని ఉత్తేజపరిచింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం



**కారేపల్లి, ఆగస్టు 5, ప్రజా జ్యోతి:**రాబోవు దసరా పండగ సందర్భంగా పెద్ద ఎత్తున జరిగే ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరలో దుకాణాల ఏర్పా టుకు వేలం పాటను ఈనెల ఏడవ తేది గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభి రామారావు,ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి జాతరలో కొబ్బరికాయలు,పూజసా మాగ్రి అమ్మకొనే లైసెన్స్ హక్కు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.11 రోజుల పాటు కాలపరిమతి గాను వేలంలో పాల్గనువారు లక్ష రూ.ప్రధమ ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గనాలన్నారు. హెచ్చు పోటదారులకు లైసెన్స్ హక్కులు కల్పించటం జరుగుతుందన్నారు.

# డబల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక ఖమ్మం జిల్లాలో పెండింగ్ ఉన్న 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో మంగళవారం చర్చించి పలు సూచనలు చేశారు.ఖమ్మం జిల్లాలో 7229 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా 6107 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని, 655 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని,467 ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేదని అధికారులు కలెక్టర్ కు నివేదిక అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రారంభం కాని 467 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మినహాయిస్తే ఖమ్మం జిల్లాలో 6762 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటాయని, వీటిలో 5630 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటికే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, మిగిలిన 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం 260 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 217 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయి మౌళిక వసతుల కల్పన పెండింగ్ ఉన్నాయని, 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయని అన్నారు. రెవెన్యూ శాఖ పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.217 ఇండ్ల వద్ద పెండింగ్ ఉన్న ఇన్ ఫ్రా పనులు యుద్ధ ప్రాతిపదికన ఆగస్టు నెలాఖరు వరకు పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయింపు జరగాలని అన్నారు.జిల్లాలో వివిధ దశల్లో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇండిపెండెంట్ గా ఉన్న 383 ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల నమూనాలో లబ్ధిదారులే నిర్మించుకునేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రస్తుత స్థితిగతుల ఆధారంగా లబ్ధిదారుడికి ప్రభుత్వ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జి+1,జి+2 మోడల్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు ప్రత్యేకంగా ప్రభుత్వం మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు.ఈ సమావేశంలో హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్,ఎన్.పి.డి.సి.ఎల్.,పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఆశ్రమ విద్యార్థుల ఆరోగ్యం నిలకడ -మట్టా దయానంద్

- ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసిన మట్టా, అధికారులు



**కల్లూరు ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):**కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో కల్తీ ఆహారాల పై ఆరా తీసి కల్తీ ఆహారాలకు పాల్పడిన వ్యక్తులను ఉపేక్షించేది లేదని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మంగళవారం కల్లూరు మున్సిపాలిటీ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో కల్లూరు గిరిజన ఆశ్రమ విద్యార్థులు చికిత్స గురించి పిల్లల ఆరోగ్య పరిస్థితినీ స్వయంగా పరిశీలించారు. అనంతరం పిల్లలకు ఫుడ్ పాయిజన్ జరిగిన తీరును పై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు,ఒక డాక్టర్ గా విద్యార్థిని లను ఆరోగ్యం పరిశీలించి పూర్తి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిలకడగా ఆరోగ్యంగా ఉండటంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. తల్లిదండ్రులు తన పిల్లలను ఉన్నత స్థాయిలో చదివించాలని దృఢ సంకల్పంతో గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివిస్తూ ఉంటే సిబ్బంది వార్డెన్ ల నిర్లక్ష్య ధోరణి తీవ్రంగా ఖండించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలను ప్రాంగణాన్ని సందర్శించి పరి



శీలించారు ఆహార నిల్వలు గదిని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థినిల తో కొద్దిసేపు ముచ్చటించిచారు ఎవరు వకల్తీ ఆహారాలకు పాల్పడితే విధులు పట్ల నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అట్టివారి పై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం వంటగదులను ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించి కూరగాయలు నాణ్యత కలిగిన పచారి సరుకులను మాత్రమే పిల్లలకు మెనూ ప్రకారంగా వడ్డించాలని సూచించారు , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు ఆశ్రమ పాఠశాలలకు భారీ స్థాయిలో మెనూ చార్జీలు పెంచారని పిల్లలకు నాణ్యత పౌష్టిక ఆహారాలను అందించే విధంగా 40% మెనూ చార్జీలు పెంచారని.హాస్టల్ వసతుల్లో సౌకర్యాలు నిమిత్తము ఎప్పటికప్పటికీ ప్రభుత్వానికి నివేదిక అందించాలని 10 అంశాలతో కూడిన సూచనలను తెలియపరిచారు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పథకాలు వంటివి ప్రజల్లో నిలకడగా నిలిచాయని అందుకు నిదర్శనంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలలో తారతమ్యం లేకుండా నిరుపేదలకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, భాగం ప్రభాకర్, పోట్రు అర్జున్ రావు, ఏనుగు సత్యంబాబు, మాజీ ఎంపీటీసీ దామాల రాజు, తక్కెళ్ళ పార్టీ దుర్గాప్రసాద్, బత్తుల రాము, పెదబోయిన శ్రీనివాసరావు,బైర్ల కాంతారావు, ఉబ్బన రాంబాబు, తోట సుబ్బారావు, మట్టా రామకృష్ణ త దితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా

- ఖమ్మం జిల్లా ఎస్ ఇ ఇనుగుల శ్రీనివాసచారి

**కల్లూరు ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):**కల్లూరు మండల పరిధిలోని 33/11కె.వి. బత్తులపల్లి విద్యుత్ ఉపకేంద్రము నకు సుమారు రూ. 39 లక్షల అంచనా వ్యయముతో చేపట్టి పూర్తిచేసిన 33 కె.వి. లైను ను ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇనుగుల శ్రీనివాస చారిచే ప్రారంభించబడినది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇనుగుల శ్రీనివాస చారి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన 33 కె.వి. లైను వలన 33/ 11కె.వి. బత్తులపల్లి విద్యుత్ ఉపకేంద్రము పరిధి లోని 10 గ్రామములకు సంబంధించిన సుమారు 3000 మంది విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా అంతరాయములు తగ్గటమే కాక విద్యుత్ సరఫరా లో ఓల్టేజి మెరుగు పడటం వలన వినియోగదారులకు మెరుగైన మరియు నాణ్యమైన విద్యుత్ అందనున్నట్లు తెలియచేయటం జరిగింది.ఈ కార్యక్రమము నందు సత్తుపల్లి విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ లునావత్ రాములు, కల్లూరు సహాయ ఇంజనీర్ పి. వెంకట్ కల్లూరు విద్యుత్ శాఖ సిబ్బంది మరియు బత్తులపల్లి గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగింది.



# గ్రామీణ వైద్యులపై ఐఎంసి డాక్టర్ల దాడులను ఆపాలి

- ఆర్ఎంపీలకు గుర్తింపు పునిచ్చేంత వరకు పోరాటమే
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి
- గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి
- గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు



**కారేపల్లి ఆగస్టు 5, ప్రజా జ్యోతి:** నిత్యం గ్రామాలలో ప్రజలతో మమేక మై ప్రాథమిక వైద్యం చేసుకుని జీవించే గ్రామీణ వైద్యులపై ఐఎంసి,ఐ ఎం ఏ డాక్టర్ల దాడులను ఆపివేసి గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించి, స్వేచ్ఛ గా గ్రామాలలో వైద్యం చేసుకునే వెసులుబాటు కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లిలోని సీతారామ హోటల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపి,పిఎంపీలకు ప్యారా మెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చేందుకు నిధులు మంజూరు చేసి శిక్షణ ఇచ్చిన విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పారామెడికల్ బోర్డు కు సరిపడా నిధులు విడుదల చేసి ఆర్ఎంపీపీ, పిఎంపీలకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలనికోరారు. ఎలాంటి రహదారి సౌకర్యంలేని మారుమూల ప్రాంతాలలో సైతం రేయి అనక, పగలనక పేద ప్రజలకు సేవా భావంతో మారుమూల పల్లె ప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న ఆర్.ఎం.పి,పి.ఎం.పిలపై కొంతమంది క్వాలిఫైడ్ డాక్టర్లు కక్ష పూరితంగా వ్యవహరిస్తూ ఎలాంటి వైద్య సేవలు అందించరాదని గ్రామ గ్రామం తిరుగుతూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను సీజ్ చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆర్ఎంపీలపై దాడులు చేసి క్లినిక్ లను సీజ్ చేస్తే ప్రజల తిరుగుబాటుకు గురికాక తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఆర్ఎంపీలను నకిలీ వైద్యులు అనడం సరికాదు గ్రామాలలో ప్రాథమిక వైద్యం చేసే ఆర్ఎంపీలను నకిలీ వైద్యులని ముద్ర వేయటం ఐ ఎం సి డాక్టర్లకు తగదని జిల్లా అధ్యక్షులు పిట్టల హితవు పలికారు. ప్రతి గ్రామీణ వైద్యుడు ఏదైనా క్వాలిఫై డాక్టర్ వద్ద ఐదు నుండి పది సంవత్సరాలు వైద్య సేవలను అందించి మాత్రమే ప్రాథమిక వైద్యం అందిస్తున్న విషయం మీకు తెలుసు కదా అన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలన్నారు. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ లక్ష్యం పూర్తి కావాలంటే గ్రామీణ వైద్యులను ప్రభుత్వపరంగా అందించే వైద్య సేవలలో భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులు ప్రజాప్రతినిధులు గ్రామీణ వైద్యుల గుర్తింపు కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి ప్రస్తుతం ప్రభుత్వంలో భాగస్వాములైన మంత్రులు, ప్రజా ప్రతినిధులు గ్రామీణ వైద్యులకు గుర్తింపు వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జిల్లా అధ్యక్షులు పిట్టల కోరారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే చేస్తున్నారని అలాంటి వారిని స్వేచ్ఛగా గ్రామాలలో వైద్యం చేయించుకోనివ్వాలని ప్రభుత్వ వైద్యాధికారులు క్వాలిఫైడ్ డాక్టర్లకు ఆయన సూచించారు. ఆర్ఎంపీలకు గుర్తింపు ఇవ్వనిచో తెలంగాణ రాష్ట్రంలోని అన్నీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటరామయ్య,ఆకారపు రఘు, సింగరేణి మండల అధ్యక్షులు మండేపూడి వీరయ్య చౌదరి,బండి వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ధర్నాకి తరలిన కాంగ్రెస్ నాయకుడు అడపా అనిల్ చౌదరి




**తల్లాడ, జులై 5 (ప్రజా జ్యోతి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొనేందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, యువనేత అడపా అనిల్ చౌదరి ఢిల్లీకి తరలి వెళ్లారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ధర్నాలో పాల్గొనేందుకు వెళ్లినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి అమలు చేయాలని కోరారు. ఆయన వెంట వరికొల్లు వంశీ ఉన్నారు.

# కార్పొరేట్ సంస్థలకోసం గిరిజన చట్టాలు మార్పు

- అణగదొక్కబడుతున్న గిరిజనలు
- గిరిజన సంఘం నేత వజ్జా రామారావు



**కారేపల్లి, ఆగస్టు 5, ప్రజా జ్యోతి :** అడవిని నమ్ముకోని జీవిస్తున్న ఆదివాసీలను పాలకులు అణగదొక్కుతున్నారని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు విమర్శించారు. మంగళవారం సింగరేణి మండలం ఎర్రబోడులో అదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు అభివృద్ధికి దూరంగానే ఉంటున్నాయన్నారు. ఎస్టీ,ఎస్టీ సబ్ ప్లాన్ ఉన్నా ఆ నిధులు పక్కదారి పడుతుండటంతో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవటం లేదన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకుండా పారెస్టు అధికారులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అటవీ హక్కుచట్టంలో మార్పులు చేస్తూ అడవి నియమాలను తీసుకవస్తుందన్నారు.దీంతో అదివాసీలను అడవుల నుండి తరిమివేసి కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టపెట్టాలని కుయుక్తులు పన్నుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ లేక పోవటంతో ఈ ప్రాంత గిరిజనులు సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా హక్కుల దినంగా ప్రతి గిరిజన గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కుర్సం భద్రకాళి, వజ్జా సామ్రాజ్యం, చరప ఈశ్వరి, వజ్జా అనంతమ్మ, వజ్జా లక్ష్మి, రత్నకుమారి, చరప సుశీల, వజ్జా లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నాయకుడు బోడేపూడి వెంకటేశ్వరరావు

- కార్మిక సంఘం జిల్లా నాయకులు తన్నీరు అర్జున్ రావు



**కల్లూరు ఆగస్టు 05 (ప్రజా జ్యోతి):** బోడెపూడి వెంకటేశ్వరరావు 28వ వర్ధంతి సందర్భంగా కల్లూరు మండలం చింతలపూడి జగ్గయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తన్నీరు కృష్ణా అర్జున్ రావు ఫోటోకు దండ వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతు ,కార్మిక ఉద్యమాలలో అగ్రగామిగా నిలిచిన కమ్యూనిస్టు నాయకుడు వెంకటేశ్వరరావు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఆయన పాలేరు నుంచి బడిపంతులు గా జీవితం ప్రారంభించి ప్రజా సమస్యలపై అంకితభావంతో పోరాడారు. ఖమ్మం జిల్లా కార్యదర్శి ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా శాసనసభ మార్క్సిస్టు పక్ష నేతగా బాధ్యతలు నిర్వహించారు. వ్యవసాయ అభివృద్ధి సాగునీటి ప్రాజెక్టులు విద్యా సంస్థల స్థాపనలో ఆయన చేసిన కృషి ఓ మైలురాయిగా నిలిచిపోయింది. ఆయన నీతి నిజాయితీ అభివృద్ధి పట్ల నిబద్ధత ఈరోజు రాజకీయాల్లో అరుదైన దృష్టాంతంగా నిలుస్తోంది నేటి సంక్లిష్ట రాజకీయ ఆర్థిక పరిస్థితుల్లో ఆయన చూపిన మార్గం ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి ,పార్టీ మండల కమిటీ సభ్యులు దోమతొట్టి పుల్లయ్య, క్రాంతికుమార్,మట్టా వెంకటక్రిష్ణ,కత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ వాక్ ఫౌండర్ను ఘనంగా సన్మానించిన అడ్డగోడ



**కారేపల్లి, ఆగస్టు 5, ప్రజా జ్యోతి:** మిషన్ వాక్ సంస్థ ఫౌండర్ ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బాధావత్ రవిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో తన స్వగృహం నందు మంగళవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు అనేక రాష్ట్రాల్లో మిషన్ వాక్ సంస్థ ద్వారా కేంద్రాల నడుపుతూ ఎంతోమందికి ఫిజియోథెరపీ ద్వారా వైద్య చికిత్సలు అందిస్తున్న రవి త్వరలో ఖమ్మం కేంద్రంగా నూతన సెంటర్ ని ఏర్పాటు చేయనున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రవి అంచలంచలుగా ఎదుగుతూ వివిధ అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్న అనేకమందికి ఫిజియోథెరపీ ద్వారా సేవలందిస్తున్నారు. మిషన్ వాక్ అనేది హైదరాబాద్లో ఉన్న ఒక ఫిజికల్ థెరపీ రిహాబిలిటేషన్ సెంటర్. ఇది 2016లో డాక్టర్ రవి బదావత్ చేత స్థాపించబడింది. మిషన్ వాక్ కింది సేవలను అందిస్తుంది: వృద్ధుల ఫిజియోథెరపీ సంప్రదింపులు, క్రీడా గాయాల పునరావాసం,శస్త్రచికిత్సకు ముందు తర్వాత సంరక్షణ చేపడతారు.. వీరు సాంప్రదాయ శారీరక చికిత్స, వృత్తి చికిత్స ప్రసంగ చికిత్సకు మించి, వినూత్న సాధనాలు పద్ధతులను ఉపయోగించి జీవితాలను మారుస్తారని పేర్కొన్నారు,. వీరు ముఖ్యంగా వెన్నుపూస గాయాలు మరియు స్ట్రోక్లతో బాధ పడుతున్న రోగులకు రోబోటిక్ సహాయంతో పునరావాసం అందిస్తారు,. ఈ కార్యక్రమంలో దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు.